కాలంతో నడిచిన కలం

# చైత్రయాత్ర

అల్లం రాజయ్య సాహిత్యవిశ్లేషణ



వరవరరావు

PERSPECTIVES

ISBN-978-93-81172-21-6
ప్రచురణ సంఖ్య : **64**

ప్రథమ ముద్రణ :
ఫిబ్రవరి 2021

కాలంతో నడిచిన కలం
**జైత్రయాత్ర**
(అల్లం రాజయ్య సాహిత్య విశ్లేషణ)

[Long March - A Literary Critical Analysis in Telugu by Varavararao on the Literature of Allam Rajaiah]

రచయిత : **వరవరరావు**

సంపాదకుడు : **పాణి**

పబ్లిషర్స్ :
**ప ర్ స్పె క్టి వ్స్**
సామాజిక శాస్త్రం / సాహిత్యం
ప్లాట్ నెం 305
ఇ.నెం. 2-2-647/182/ఎ3
హిమశివ అపార్ట్‌మెంట్స్
బాగ్ అంబర్‌పేట్
హైదరాబాద్-500 013
సెల్ : 8332934548

**వెల : ₹ 250/-**



**for E book : www.kinige.com**
**website : telugubooks.com**

కవర్ డిజైన్ :
**రమణజీవి**
9951618021

కంపోజింగ్ & లేఅవుట్ :
**శ్రీ సాయి గ్రాఫిక్స్**
9542247373

ముద్రణ :
**హిమాలయ గ్రాఫిక్స్**
భాగ్యనగర్ కాంప్లెక్స్,
ఆర్‌టిసి క్రాస్‌రోడ్స్ వద్ద,
హైదరాబాద్ - 500020.
ఫోన్ : 040-42306884

సోల్ డిస్ట్రిబ్యూటర్స్ :
**నవోదయ బుక్ హౌస్**
ఆర్యసమాజ్ ఎదురు వీధి
కాచిగూడ చౌరాస్తా,
హైదరాబాద్-500 027
ఫోన్ నెం. 040-24652387

# రాజన్న బాటలో

ముందుమాటలు

★ యుద్ధ వ్యాకరణం .... ఎ.కె. ప్రభాకర్ 7

★ జైత్రయాత్రలో ఆ ఇద్దరు ... పాణి 11

1. వ్యవసాయరంగం - విప్లవోద్యమం

నవలలు - కొలిమంటుకున్నది 19

ఊరు 22

అగ్నికణం 27

2. ఆదివాసీ - కార్మికరంగం - విప్లవోద్యమం

కథలు - సృష్టికర్తలు 74

తల్లిచేప 107

అతడు 135

3. ఆదివాసీ - విప్లవోద్యమం

నవలలు - కొమురం భీము 183,190

వసంతగీతం 244

★ యాభై వసంతాల జైత్రయాత్ర - అల్లం రాజయ్య 286

# జైత్రయాత్రలో
# కాల్పనికుడు, విశ్లేషకుడు

*అట్టడుగు ప్రజలు నిర్మిస్తున్న చరిత్రకు ఒకరు కల్పనా రూపాన్ని ఇచ్చారు. మరొకరు దాని వాస్తవ - కల్పనా తీరాలను కలిపి విశ్లేషించారు. ఆ ఇద్దరూ చరిత్ర తమకిచ్చిన చోటి నుంచి బయల్దేరారు. ఒకే చోటికి చేరుకున్నారు. రెండు వైపుల నుంచి ఒకే పనిలో మోహరించారు. తమ కళ్ల ముందటి జన సందోహంలోని అర్థాలను వెలికి తీశారు. తమ వ్యక్తిత్వంలో, మేధలో అంతర్లీనం చేసుకున్నారు. తిరిగి ఎవరి భాషలో వాళ్లు పునర్నిర్మించారు. ఒక మహత్తర చారిత్రక యుగ అవసరాన్ని తీర్చారు.*

*ఇవాళ వెనక్కి తిరిగి చూసుకుంటే ఇలాంటి అత్యద్భుత సృజనాత్మక, మేధో ప్రక్రియ మన కళ్ల ముందే జరిగిందా? అనిపిస్తోంది. ఈ నేల పొరలను పెళ్లగించి కరకు దుర్మార్గాలను చదును చేసి కొత్త ప్రపంచపు కళాత్మక నిర్మాణం చేస్తున్న వేలాది మంది బలిదానాల మధ్య, లక్షలాది మంది రోమాంచిత సాహసాల మధ్య ఇదంతా జరిగిందని తప్ప మరే విశేషణాన్నీ వాడలేం.*

*బహుశా ఏ దేశ విప్లవంలో అయినా ఇలాంటి టైం కీపర్ అయిన సృజనకారుడు ఉన్నాడా? నిర్మాణమవుతున్న చరిత్రలో భాగమవుతూనే మునుముందు చూపును ప్రదర్శించగల వ్యాఖ్యాత ఉన్నాడా? ఏమో తెలియదు. అలాంటి అపురూపమైన సమ్మేళనం అల్లం రాజయ్య, వరవరరావు.*

* * *

ప్రజా పోరాటాల్లోని వ్యక్తావ్యక్త ఆకాంక్షలను, వాటి చారిత్రకతను రచయితలు గుర్తించగలగాలి. అలాంటి వాళ్లే పోరాటాల్లో సంలీనమైన జీవితాలను చూస్తారు. జీవితపు మారుమూలలను తేజోవంతం చేసిన వెలుగు రేఖలను సృజనాత్మకం చేస్తారు. వాళ్లే చరిత్రను నడిపే మానవ కర్తృత్వాన్ని ఒకానొక బిందువు నుంచి విస్తారమైన చారిత్రక ప్రపంచం దాకా చూస్తారు. ఈ తాత్వికత లేకుంటే రాజయ్య 2100 పేజీల కథలు, నవలలు రాయగలిగేవారు కాదు. ఆ సాహిత్యం మీద వివి 280 పేజీల వ్యాఖ్యానం చేయగలిగేవారు కాదు. జీవితంలోని మార్పు క్రమాలను అనుక్షణం పరిశీలించగల దార్శనికత వల్లే ఇది సాధ్యమైంది.

ఈ సాహిత్యమూ, విశ్లేషణా ధ్వంసమైపోతున్న పాత వ్యవస్థ గురించే కాదు. రూపొందుతున్న కొత్త జగత్తు గురించి. హింసా పీడనల గురించే కాదు. స్వేచ్ఛా ఆకాశాల గురించి. అణగారిపోయిన, వెలివేతలకు గురైన మనుషుల్లోని సకల సృజనాత్మకతలు విముక్తమయ్యే సంరంభం గురించి. మనుషులు లేచి నిలబడినప్పుడు కనిపించే మిరమిట్లు గొలిపే అద్భుత కోలాహలాల గురించి.

అయితే ఇందులో కన్నీళ్ల, బాధలు, ఎదురుదెబ్బలు లేవా? లేకేం. ఉండటమే గతితర్కం. దానికి సృజనాత్మక రూపమే రాజయ్య సాహిత్యం. ఆయన రాసిన 91 కథలు, 5 నవలల్లోని జీవితానుభవాల నుంచి వివి చరిత్రను అల్లుకుంటూపోయారు. దీని కోసం ఆయన వేలాది ఘటనలు, సందర్భాలు పేర్చారు. చరిత్రలో భాగమై కూడా చరిత్రకు అందకుండా పోయిన అపురూపమైన వందలాది మంది వ్యక్తులను ఎత్తి చూపించారు. చరిత్ర చెక్కిలిపై నుంచి రాలి ధూళిలో కలిసిపోయిన కన్నీటి బిందువులన్నిటినీ చేతిలోకి తీసుకున్నారు. రాజయ్య సాహిత్యంలో కనిపించే పాత్రల వెనుక ఉన్న నిజ వ్యక్తులను మనకు పరిచయం చేశారు. కథలు, నవలల నిండా పరుచుకున్న ప్రజల జీవన్మరణ పోరాటంలోంచి ఉదయించిన చరిత్ర అడుగుల్లో అడుగు వేస్తూ మన చేయిపట్టి నడిపించారు. ఎవరెవరు ఎక్కడ కలిశారో, ఎందుకు కలిశారో, ఏం చేశారో గుర్తు చేశారు. 'మామూలు' మనుషులు మాత్రమే అసలైన చరిత్ర నిర్మాతలనే సత్యాన్ని రాజయ్య సాహిత్యంలోంచి నిరూపించారు. గత నలభై ఏళ్లలో విప్లవోద్యమం తీసుకున్న సాహసోపేత నిర్ణయాల తార్కిక పర్యవసానాలను గ్రాఫికల్‌గా చిత్రికపట్టారు. అనేకానేక చారిత్రక సన్నివేశాలను మన ముందు ప్రదర్శించి వాటి అంతరార్థాలను వివరించారు.

ప్రజల అనుభవాలను, సంఘర్షణ క్రమాలను, వాటిలోని విద్యుత్తేజాలను రాజయ్య తన పాత్రలు రూపొందిన తీరులోంచి కాల్పనీకరించారు. ఆ పాత్రల




# 2. "ఊరు మనది....వాడమనది"

ఊరు ఒకటి ఏర్పడిన తర్వాత అది మారకుండా ఉండదు. రోజు తర్వాత రోజు ఏడాది కేడాది గడిచినా, బతుకులో చెప్పుకోవడానికేమీలేని మార్పు గురించి చెప్పడానికి కళారూపాలు అక్కరలేదు. నాకు తెలిసి ఒక ఊరు మారింది. ఊరు పక్కనున్న ఏరు మారింది. ఆ వాగులోని ఇసుకంతా లారీలు పట్టణంలో నిర్మాణమయ్యే బంగళాల కొరకు ఎత్తుకపోవడంతో వెన్నెల నెమరేసే ఏరు చీకటి గుంటయింది. అల్లం రాజయ్య ఊరి ప్రకృతినీ, ఊరిలోని మనుషుల ప్రకృతినీ చెప్తాడు గాని ఊరు భూగోళం చెప్పడు. మారుతున్న చరిత్రకు భూగోళం ఎంత అవసరమో ఊరును చూసినప్పుడల్లా నా కనిపిస్తుంది. అయితే రాజయ్య చెప్పదలుచుకున్న ఊరు కథ వేరు.

మనదేశంలో ఊరంటే దేశం. ఊరంటే ప్రజలు. ఊరంటే భూమి. ఈ ఊరికి, భూమికి, దేశానికి చెందని వారికి ఊరిమీద, భూమిమీద, దేశం మీద అధికారం తరాలుగా చెల్లుబాటవుతున్నది. ఊళ్ళల్లో భూమికొరకు వచ్చే తగాదాలు ఊళ్ళు పుట్టినప్పటినుండీ ఉన్నవి. భూమి పుట్టినప్పటినుండీ లేవు. మనిషి పుట్టినప్పటినుండీ లేవు. భూమిమీద మనుషులు సమాజంగా బతుకుతున్నప్పటి నుండీ లేవు. కాని భూమిని మనిషి మచ్చిక చేసుకున్నప్పటినుండీ ఉన్నవి. సూదిమొనంత భూమికోసం కురుక్షేత్ర యుద్ధం చేయాల్సి వచ్చింది. భూతల్లి బిడ్డను, నాగేటి చాళ్ళలో దొరికిన సీతను రాక్షసుడు ఎత్తుకపోతే రామరావణ యుద్ధం జరగాల్సి వచ్చింది. భూమికోసం జ్ఞానాలు, తత్వాలు, శాస్త్రాలు పుట్టాయి. కాని ఇవేవీ భూమితో అనుబంధం ఉన్న మనిషికి భూమి నివ్వలేదు. రాజ్యాధికారం చేజిక్కిన మనిషికి మాత్రమే భూమి నిచ్చినవి.

కనుక రాజయ్య భాషలో మట్టి బుక్కి, మట్టి ఏర్గే మట్టి మనిషికి మట్టిలోని ఫలసాయం దక్కాలంటే, దున్నేవానిదే భూమి కావాలి నిజమేకాని అందుకోసం

దున్నేవానికి రాజ్యంమీద అధికారం రావాలని నక్సల్బరీ చెప్పింది. మొదట, తెలంగాణ చెప్పింది. దాన్ని నక్సల్బరీ, అనుభవం మీద మరింత నొక్కి చెప్పింది. అందుకే, బాహ్యంగా ఏ మార్పూ కనిపించని భారతదేశంలోని నక్సల్బరీలు అంతరంగా రసాయనిక పరిణామం చెందడం ఈ పద్నాలుగేళ్ళ భారతదేశ చరిత్ర అనుభవం. ఊరు మారింది అనేమాట నక్సల్బరీ వెలుగులో చూసినపుడు అది పైన చెప్పిన రోజు గడచి రోజు రావడం కాదు, ఎండ పగిలి వానమబ్బు రావడం, మబ్బుచిట్లి చినుకు రాలడం, చినుకురాలి నేల పులకెత్తడం.

1967 నవంబర్ ప్రాంతాల్లో ఊర్లోపుట్టి, ఊర్లో పెరిగి, ఊరితో మమేకమైన ఒక రచయితను కలిసినపుడు ఒక తెలుగు పత్రిక మారుమూలల్లో మాత్రమే చోటు చేసుకున్న నక్సల్బరీ సంతాల్‌ల తిరుగుబాటు వార్త చూసి ఇక ఊర్లు ఊర్లుగా ఉండవు అని అన్నాడు. నక్సల్బరీ అంటే ఒక అర్థంలో ఊర్లు ఊర్లుగా ఉండక పోవడమే. నక్సల్బరీ సంతాల్‌లు తాము దున్నే భూమి మీద అధికారం సంపాదించు కోలేదు. కాని భారత రైతంగానికంతా భూమి మీదనే కాదు విప్లవం ద్వారా రాజ్యం మీద అధికారం తెచ్చుకోవాలని చైతన్యాన్ని కలిగించారు. అందుకే కుపంట్లో నిప్పులాగా నక్సల్బరీ రాజుకుంటూనే ఉన్నది.

తెలంగాణ రైతాంగం వెట్టిచాకిరీకి, భూస్వామ్యానికి, జమీందారీ జాగీర్దారీ విధానానికి వ్యతిరేకంగా వీరోచిత పోరాటం చేసింది. కొత్త రూపాల్లో వాళ్ళు పోరాడిన వికృత వ్యవస్థ కొనసాగుతున్నదా లేదా అనే చర్చ వేరు. కానీ జమీందారు, పెత్తందారు (స్వభావంలో) కూడా ఈనాడు తననా పేరుతో పిలవడం గౌరవప్రదమనుకోడు, తిట్టనుకుంటాడు. ఊరు నవలలో రైతు కూలి సంఘం నిర్వహించిన పోరాటాల తర్వాత కూడా వెట్టి చేయక తప్పని జీతగాడు "నీ బాంచెను దొరా" అనలేదని దొరకూడా కనిపెట్టగలిగినట్టు, బానిసత్వం తెంచుకోవలసిన సంకెల అనే సంగతి, అసహ్యించుకోవలసిన స్థితి అనే విషయం ప్రజల స్పృహలోకి వచ్చింది. వచ్చిన భూమి పోయింది. తెచ్చిన పోరాటం పోయింది. కాని మనుషులు అదే మనుషులుగా ఉన్నారనడానికి లేదు. కొత్త దోపిడీ రూపాలకు, కొత్త మోసాలకు, కొత్త బానిసత్వానికి... రాజకీయ పరిభాషలో వలస, భూస్వామ్య దోపిడీ స్థానంలో అర్ధవలస, అర్ధభూస్వామ్య దోపిడీకి గురి అవుతున్న మాట నిజమే. ఈ కొత్త మార్పు ఊళ్ళల్లోకి పంచాయితీలను తెచ్చింది. కొత్త దొరలను, కొత్త దళారీలను తెచ్చింది. ఊర్లు మారినవి. కాని ఈ మార్పు కూడా మార్పుకాదు. పట్టణాల్లో ఉండి తమ పట్టాలో ఉన్న వేల ఎకరాల భూమి ముఖమెరగని దొరల (absentee landlords) స్థానంలో




# 3. కాలంతో నడిచిన కలం

ఇవ్వాళ దేశవ్యాపితమైన ఒక ప్రత్యామ్నాయ ప్రజా ఉద్యమాన్ని 'జగిత్యాల జైత్రయాత్ర' అందాం. కానయితే ఇది నక్సల్బరీ పంథా. తెలుగు నేలమీదికి తూర్పు సముద్రం మీది గాలి, తూర్పు కనుమల మీద గాలి గుసగుసలు పోయి శ్రీకాకుళంలో ప్రవేశించి ఒక కొత్తతరాన్ని, నూతన మానవావిష్కరణకు భరోసా ఇచ్చే వాతావరణాన్ని కల్పించి గాయపడి సొమ్మసిల్లింది. అడవికి, ఆదివాసికి పోరాటమూ కొత్తకాదు, ఓటమీ కొత్తకాదు. అలవోకగా ప్రత్యామ్నాయ రాజకీయాలు లేదా ఇంకా విస్తృతంగా ప్రత్యామ్నాయ ప్రజారాజకీయాలు అనే మాట వాడడం దాని రూపసారాలు తెలియకుండా వాడడం ఎంత సులభమో, ఆదివాసేతరులు ఆదివాసులను అర్థం చేసుకోవడం అంత కష్టం. ఆదివాసులకు రాజ్యం లేదు, కేంద్రం లేదు. ఆస్తి లేదు. ఇవి లేకుండా ఆలంబనే లేదని కండిషన్ అయిపోయే స్థితికి మనను వలసపాలన - అందమైన పేరుతో చెప్పుకోవాలంటే ఆధునిక రాజనీతి - కట్టిపడేసింది. కనుక దాదాపు రెండువందల సంవత్సరాల తెలిసిన వలస పాలన వ్యతిరేక పోరాటాల్లో ఆదివాసులు ప్రదర్శించిన సాహసాలు మనల్నందరినీ ఉత్తేజితుల్ని చేయడమే కాదు, మనను కూడ స్వాతంత్ర్యం అంచులకు తీసుకవెళ్ళి మన సహకారమూ, సమర్థతా లోపించడం వల్ల విఫలమైనవి. కాకినాడ కాంగ్రెస్ జరిగేనాటికే గోదావరిలోయ మన్నెప్రాంతం మొదలు విశాఖ అడవిలో గున్నమ్మ నాయకత్వంలో పోరాటాలు ఉన్నాయనడానికి మనం 'ప్రధాన స్రవంతి'గా పిలుచుకుంటున్న రాజకీయ విలోమ అవగాహనయే పరిమితి..

చరిత్ర పునర్మూల్యాంకనానికి పూనుకున్న నక్సల్బరీ పంథా నేపథ్యంలో అల్లం రాజయ్య నవలల, కల్పనా సాహిత్య సందర్భం ఏమిటో చూద్దాం.

భారతీయ సమాజాలు నిచ్చెన మెట్ల కులసమాజాలు కావడం వల్ల - ఈ సమాజాల్లో విద్య, శస్త్రవిద్య బ్రాహ్మణ క్షత్రియులకే సాధ్యమైనందువల్ల వాళ్లు

వదిలిన వారసత్వంలోని అంశాలే ప్రజాజీవితంగా, అదే చరిత్ర అనుకుంటే మన చరిత్రగా మిగిలిపోయింది. రాజాస్థానాలకు, రుష్యాశ్రమాలకు బయట, సంస్కృతానికి బయట - ఇవ్వాళ మనం పిలుచుకుంటున్న శిష్ట సమాజానికి బయట జీవితమైనా, ఆ జీవితం సంఘర్షణా పూర్వకమయింది గనుక తప్పకుండా ఒక పోరాట పరంపర బౌద్ధంలోనో, పాళీ, ప్రాకృతం వంటి భాషల్లోనో, చార్వాకాది సంప్రదాయాల్లోనో ఏదీ నిరాటంకంగా కొనసాగకుండానే వలస పాలన వచ్చింది. అప్పటిదాకా దాడి, యుద్ధంగా ఉన్న జోక్యం దోపిడి, మార్కెటుల రూపం తీసుకున్నది. అది చేసిన మేలేమిటంటే సమాజంలోని అన్ని బృందాలు, వర్గాలకన్నా ముందు ఆ సామ్రాజ్యవాద జోక్యం - దోపిడీ రూపంలో వచ్చినా, నాగరికత రూపంలో వచ్చినా - ప్రతిఘటించిన వాళ్ళు ఆదివాసులే. అవి కానూ, సిద్ధూల నాయకత్వంలో బెంగాల్‌లో, బిర్సాముండా నాయకత్వంలో బీహార్ బెంగాల్ సరిహద్దుల్లో, వీరనారాయణసింగ్ నాయకత్వంలో మధ్యప్రదేశ్‌లో, గున్నమ్మ, ద్వారబంధాల చంద్రయ్య, అల్లూరి సీతారామరాజుల నాయకత్వంలో మన్నెంలో, రాంజీగోండు, కొమురంభీముల నాయకత్వంలో తెలంగాణలో - వివిధ ఆదివాసీ జాతులు చేసిన పోరాటాలు - అనివార్యంగా సాయుధంగానే సాగినవి. అంతటా ఆయా ప్రాంతాల్లో మైదాన ప్రాంతాల ఆదివాసేతర పోరాటాలను ప్రభావితం చేసినవి కూడ ఈ సాయుధ పోరాటాలే.

అయితే ఆదివాసీ పోరాటాలు సాయుధం కావడమే కాకుండా విప్లవ సిద్ధాంతంతో, ఒక రాజకీయ పంథాను చేపట్టడం అనేది 1967లో నక్సల్బరీతోనే ప్రారంభమైంది. ఇవ్వాళ మనం పిలుచుకుంటున్న భారత రైతాంగ పోరాటాలు, నూతన ప్రజాస్వామిక విప్లవం, వ్యవసాయ విప్లవం వంటి ఏ విప్లవ పరిభాషకయినా, మార్గానికైనా అది నక్సల్బరీ ఆదివాసీ పోరాటంలో ఉన్నదనే గ్రహింపు భారత విప్లవంపై ఒక కొత్త వెలుగును ప్రసరిస్తుంది. ఇంతవరకు వచ్చిన చరిత్రలో ప్రతివర్గం తనను తాను విముక్తం చేసుకునే పోరాటం మాత్రమే చేసాయి కాని కార్మికవర్గం ఒక్కటే తనతోపాటు దోపిడీ, పీడనలకు గురవుతున్న వర్గాలను విముక్తం చేస్తుందన్న మార్క్స్ విశ్లేషణను మనదేశంలో మనం సామ్రాజ్యవాద వ్యతిరేక ఆదివాసీ పోరాటాల పరిమాణాత్మక గుణాత్మక దశలకు అన్వయించి చదువుకున్నపుడు గానీ మనం విప్లవం ద్వారా ఏ విలువలను, ఏ నూతన మానవ సమాజాన్ని ఆవిష్కరించ దలుచుకున్నామో అవగాహనకు రాదు.




## ఆదివాసీ - కార్మిక రంగం : విప్లవోద్యమం

# 4. నేలగంధం - గంధక ధూమం కథలు..

అల్లం రాజయ్య మొదటి మూడు నవలలు (కొలిమంటుకున్నది, ఊరు, అగ్నికణం - 1978-82) వచ్చిన జనవరి 2008 తర్వాత ఇంత ఆలస్యంగా ఇప్పుడాయన తొలిదశ (1973-80) కథలు వెలువడుతున్నాయి. వాస్తవానికి 2008లోనే కాకున్నా 2009 జనవరి నాటికి అవి వెలువడి ఉండాల్సిందే. ఆయన కథలు మరో రెండు సంపుటాలు, మరో రెండు నవలలు ఒక సంపుటంగానూ రావల్సి ఉన్నాయి. ఈ సంపుటాలన్నీ పర్‌స్పెక్టివ్స్ ప్రచురణకు సిద్ధం చేసి కూడా చాలా కాలం అయింది. నక్సల్బరీ రైతాంగ పోరాటం ప్రారంభమై, విప్లవ రచయితల సంఘం ఏర్పడి నాలుగు దశాబ్దాలు గడిచిన సందర్భంగా 2007-2010 సంవత్సరాల మధ్యకాలంలో అల్లం రాజయ్య రచనలన్నీ సమగ్రంగా వస్తే - ఆ నేపథ్యంలో ఆయన రచనలను, ఆయన రచనల నేపథ్యంలో ఆ ఉద్యమాన్ని సంతులనం చేయడం ఉద్యమానికి, రచయితకు చాలా న్యాయం చేసినట్లుగా ఉండేది.

తెలుగు సమాజంలో ముఖ్యంగా తెలంగాణలో నిరంతరంగా కొనసాగుతున్న ప్రజా పోరాటాలు, ఆ నేపథ్యంలో జరుగుతున్న భావ సంఘర్షణను సృజనాత్మకంగా సజీవంగా గోర్కీ కంటే సన్నిహితంగా రాజయ్యగారు రాసారని, అందుకే ఆయన రచనలు రాబోయే తరాలు చదవాలని హరగోపాల్ గారు ఆశించారు. వర్తమానంలో జరుగుతున్న, భవిష్యత్తులో కలిగే మార్పుల వెలుగులో ఆయనే చెప్పినట్లు ఆయన రచనలను మళ్ళీ మళ్ళీ అంచనా వేయాల్సి ఉంటుంది.

కాలంతో నడిచిన మరోకలం భూషణంగారిది. అడివంటుకున్నది, కొండగాలి - అట్లా శ్రీకాకుళ ఉద్యమాన్ని ప్రతిఫలించాయి. అది ఆదివాసీ రైతాంగ పోరాటం కావడం, నక్సల్బరీ కొనసాగింపు కావడం దానికున్న మరొక బలమైన అనుకూలాంశం. కానీ ఆ ఉద్యమం సెట్ బ్యాక్ తర్వాత మళ్ళా ప్రజా పంథాలో కొనసాగడానికి వనరయింది జగిత్యాల జైత్రయాత్ర. అంటే జగిత్యాల, శ్రీకాకుళాన్ని నక్సల్బరీ పంథాలో

పునర్ మూల్యాంకనం చేసింది, పునర్ నిర్వచించింది, దేశానికందించింది. తెలంగాణలో పోరాటం నిరంతరం వివిధ దశల గుండా (పరిణామాత్మక పోరాటాలు గుణణాత్మకంగా మార్పు చెందుతూ) కొనసాగుతున్నవి. ఇప్పుడు గత నలభై రెండేళ్ళుగా దేశంలో కూడా నిరంతర వర్గ పోరాటంగా సజీవంగా ఉన్నది. సమకాలీన సజీవ సంఘర్షణకు, భవిష్యత్తుకు ఇది ఇస్తున్న భరోసాకు ఒక సృజనాత్మకమైన, శాస్త్రీయమైన పునాది, అన్వయింపులు ఉన్నాయి. అవి ఉత్పత్తి సంబంధాలను అర్థం చేసుకుని, ఉత్పత్తి శక్తుల విముక్తి పోరాటాలుగా వ్యక్తమయ్యే వైవిధ్యాన్ని పట్టుకుని అంతర్లీనంగా నడిపించే వర్గపోరాట గతితార్కిక సూత్రాన్ని పట్టుకుని సాహిత్యంలో నమోదు చేసిన రచనలు రాజయ్యవి. ఆయన రచనల్లో చాలా ఎక్కువగా ఒక పేద రైతు సజీవ చిత్రం, 'చెయ్యెత్తితే కార్జ్యం కనిపిస్తుంది' అనే పోలికతో చెప్తాడు.

సీతమ్మవారి కష్టాలు అంటే పురుషస్వామ్యం, రాజ్యం ఆమెను పెట్టిన కష్టాలు, సేవ చేయడానికి తోడు తీసుకపోయినట్లే కాకుండా అడవికి పంపి, అశోకవనం పేరుతో శోకవనానికి పంపి అగ్నిపరీక్ష పెట్టినప్పుడు మళ్ళా రాజయ్య మాటల్లో చెప్పాలంటే 'భూమి చెర చెర చీలి' ధిక్కారాన్ని ప్రకటిస్తుంది.

ప్రభుత్వాలు 'అన్నదాత'గా ప్రశంసించే రైతు ప్రేంచంద్ రైతువలె రాజయ్య సాహిత్యమంతా పరచుకుని ఉంటాడు. ప్రేంచంద్ రైతుకు నక్సల్బరీ ఆయుధం అందలేదు. రాజయ్య రైతుకు అందింది. అందుకే అల్లం రాజయ్య రైతు చెయ్యి కట్టుబానిసగా ఎత్తుతాడు. కష్టం చేయడానికి ఎత్తుతాడు. అది కొత్త కాదు. ఎదురు తిరగడానికి ఎత్తుతాడు - అదీ తెలంగాణలో కొత్త కాదు. నక్సల్బరీ అందించిన రాజ్యాధికార అవగాహనతో ఆయుధం అందుకోవడానికి ఎత్తడం కొత్త. అది రాజయ్యకు 1973లో జమ్మికుంట కాలేజి మాగజైన్లో 'శివసత్తిశక్తి' కథలో గొల్లకత్తెరసాల వ్యక్తిగత తిరుగుబాటుగా అనిపించవచ్చు కానీ అది ఆధిపత్య భావజాలం మీద తిరుగుబాటు. ఉప్పు ఏదో పీడిత జాతికి అప్పటికే అందింది. అది గాజులపల్లి నుంచి, జమ్మికుంట నుంచి, జగిత్యాల నుంచి, రాజయ్య నుంచి, గొల్లకత్తెరసాల నుంచి, సాయిని ప్రభాకర్ నుంచి ఒక విశ్వరూపమై సామ్రాజ్యవాద ప్రపంచీకరణను ప్రతిఘటిస్తున్న ఒక ప్రత్యామ్నాయంగా ఇవ్వాళ రాజ్యానికొక అంతర్గత పెనుప్రమాదంగా భూకంపంగా మారడం అనేది కమ్యూనిస్టు ప్రణాళికలోని సిస్మోగ్రాఫ్ తో కొలిస్తే అర్థమవుతుంది. ఆశ్చర్యం కలగదు.

కృత్యాద్యవస్థ అంటారే - రాజయ్య 'ఎదురుతిరిగితే' అనే కథ 1975లో రాసి ఇది కథ అవుతుందా, సాహిత్యమవుతుందా అనే సదసత్సంశయంలో చాలా




# 5. రాజన్న మార్గం

అల్లం రాజయ్య సాహిత్యం (సర్వస్వం)లో ఇది ఐదవ సంపుటి. ఆయన కథల్లో రెండవది. ఇంకా కథలు మాత్రమే రెండు సంపుటాలు త్వరలో వెలువడవలసి ఉన్నది. మొదటి సంపుటం కథలు (సృష్టికర్తలు) వెలువడి ఐదేళ్లు దాటింది. ఆ కథల కథాకాలం 1973-1980. అంతకన్నా ముందే అల్లం రాజయ్య సాహిత్యం - 1 (కొలిమంటుకున్నది, ఊరు, అగ్నికణం - మూడు నవలలు - 1978-82) వెలువడి ఎనిమిదిన్నర సంవత్సరాలు అయింది. సాహుతో కలిసి రాసిన చారిత్రక నవల కొమురం భీము (1983) పర్‌స్పెక్టివ్స్ ముద్రణగా వెలువడి కూడా మూడున్నర సంవత్సరాలు గడిచింది. ఈ మూడింటి కథాకాలం, రాజకీయార్థిక, సామాజిక, సాంస్కృతిక నేపథ్యకాలం 1973-83 ఒక దశాబ్దం. ఈ దశాబ్దం పూర్వాపరాలను ఈ మూడింటికి రాసిన ముందుమాటల్లో నాకు తెలిసిన మేరకు వివరంగానే విశ్లేషించాను.

నేపథ్యం, గతం చెప్పే క్రమంలో నేను రాసినా వర్తమానం కూడా చొరబడకుండా ఉండడం సాధ్యంకాదు. విప్లవోద్యమానికి సంబంధించిన సాహిత్యం గనుక విప్లవోద్యమ లక్ష్యం ప్రస్తావన రాకుండా ఉండదు గనుక ఆగామి భవిష్యత్తు స్వప్నాలు, ఆ స్వప్నాలు ఒక స్పష్టమైన రూపం తీసుకుంటున్న జనతన రాజ్యం గురించి నాకున్న సమాచారం, నాకున్న అవగాహన కూడా ప్రస్తావనకు వస్తుంది, వచ్చింది. ముఖ్యంగా భారత విప్లవోద్యమానికి తొలి, మలి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాలు (1946-51, 1968-72, 1978 కొనసాగింపు) దిక్సూచి కావడం అనివార్యంగా ఈ సాహిత్య నేపథ్యంలో చర్చకు వచ్చి తీరుతాయి.

మలి పోరాటానికి నక్సల్బరీ, శ్రీకాకుళాలు మార్గం వేసినప్పటికీ సెట్ బ్యాక్ తర్వాత నిలిచి ఇవ్వాటికీ పోరాడుతూ దేశానికే మార్గదర్శి అయిన జగిత్యాల జైత్రయాత్రలో కలిసి ప్రయాణం చేస్తున్న సాహిత్య బాటసారి అల్లం రాజయ్య.

ఆయన సాహిత్యంలోని పేద రైతు చెయ్యెత్తితే కార్జ్యం కనిపించినట్లుగా ఆయన సాహిత్యమంతా పరచుకున్న ఆదిలాబాదు, కరీంనగర్ రైతాంగ జీవితాలు, పోరాటాలు - మొన్న, నిన్న, నేడు, రేపులు.

కాలానికి నాలుగో డైమన్షన్ స్పేస్ కావచ్చు కానీ విప్లవ స్వప్నాలకు నాలుగవ డైమన్షన్ వర్గ రహిత సమాజ స్వప్నం. ఆ స్వప్న సాకారానికి పారిస్ కమ్యూన్ నుంచి జనతన సర్కార్ దాకా జరిగిన, జరుగుతున్న వర్గపోరాటాలు తప్ప మరో అంశం వస్తువుగా ఉండడానికి లేదు. ఒక మనిషికి దినమూ రాత్రీ పునరుక్తమవుతూ ఉన్నా ఆ మనిషి జీవితం వర్తులం కాదు. సమాజ జీవితమూ అంతే. సూక్ష్మంగా చూడగలిగితే దినము రాత్రిగానో, రుతువులుగానో ఆవర్తమవుతున్నట్లు కనిపించే కాలం గడచిన క్షణంలోకి మళ్లీ ఎన్నడూ ప్రవేశించదు. ప్రవాహంలోని నీటిచుక్క మళ్లీ ఎన్నడూ ప్రవాహ ప్రారంభంలో కనిపించదు.

వ్యక్తుల సమూహమైన సమాజంలో ప్రతి వ్యక్తికీ ఒక వ్యక్తిత్వం ఉంటుంది. ఇన్ని యుగాలు గడచి వచ్చిన మానవ సమాజం నడక ఎంత వైవిధ్య భరితమైంది అయి ఉండాలి! అందులోనూ ప్రాణికోటి నుంచి శ్రమ వల్ల ఒక మానవాకృతి దాల్చిన ఆలోచన, ఊహ, చైతన్యం - రక్త మాంసాలతో, కన్నీళ్లతో, చిరునవ్వులతో, స్వార్థంతో, సహకారంతో, రాగబంధాలతో, బంధాలను తెంచుకున్న త్యాగాలతో వ్యక్తమయ్యే సాహిత్యం వస్తువు వల్ల కాదు, అది వ్యక్తమైన తీరులోని జీవన సజీవ వైవిధ్యం వల్ల ఎప్పుడూ కొత్తగానే ఉంటుంది. సాహిత్యాన్ని సమాచారం కోసం చదువం. జ్ఞానం కొరకూ చదువం. మనల్ని మనం ఉన్నతీకరించుకోవడానికి చదువుతాం. మన బలహీనతలు, అల్పత్వాలు, మనవంటి వాళ్లే వాటిని అధిగమించిన సంఘర్షణలు, పోరాటాలు పోల్చుకోవడానికి చదువుతాం. మానవ ప్రవృత్తి, స్నేహం, ప్రేమ, త్యాగం వంటి విలువల్లోకి మారే చైతన్య క్రమంలో ప్రపంచ వ్యాప్తంగా మనుషులు ఏయే సమస్యలెదుర్కొన్నారు, ఏ వైఫల్యాలు, ఓటములు చవిచూసారు, ఎట్లా పెనుగులాడారు, కాలగర్భంలో కలిసిపోయినా ఏం మిగిల్చిపోయారు - మనమెక్కడున్నాం - చుట్టూ మసలుకొనే మనుషుల వంటి వాళ్లూ, కాని వాళ్లూ, సమకాలీనులే కాదు... సర్వకాలీనులు అయిన మనుషులు విడిగానూ, కలిసీ, విడిపోయి, ఘర్షణపడి, సంఘటితమయి మనకేమిచ్చారు... మనకు వాళ్లు ఏమైనా ఇవ్వడానికి వాళ్ల దేశకాలాలు వాళ్లకు కలిగించిన అవరోధాలు ఏమిటి... అందించిన సాధనాలు ఏమిటి - ఎంత సంక్లిష్టం!




# 6. విప్లవనీతి

## 1

అల్లం రాజయ్య 2018 ఆగస్ట్ 27వ తేదీ సాయంత్రం 'మలుపు ప్రచురణలు'గా వెలువరించిన గూగీ వాథియాంగో మొట్టమొదటి నవల తెలుగు అనువాదం 'ఏడవకు బిడ్డా' ఆవిష్కరించడానికి ముఖ్య అతిథిగా వచ్చాడు. ఆ నవలను పత్రికా రచయిత, కథకుడు అయోధ్యరెడ్డి అనువదించాడు. గూగీ వాథియాంగో ఆఫ్రికా ఖండంలో కెన్యాలో 1938లో పుట్టాడు. రాజయ్య తెలంగాణలో 1952లో పుట్టాడు. గూగీ కన్నా 14 సంవత్సరాలు చిన్న. గూగీ తన తొలి నవల తన 26వ ఏట 1954లో రాసాడు. అంటే రాజయ్య పుట్టిన రెండు సంవత్సరాలకు. రాజయ్య తన తొలి కథ 1973లో 21వ ఏట రాసాడు (శివసత్తి శక్తి). రాజయ్య కథలు రాయనిదెప్పుడని. చెప్పనిదెప్పుడని. రాజయ్యే కాదు గూగీ రాయనిదెప్పుడని, కథలు చెప్పనిదెప్పుడని.

మనం మాట్లాడుకోవాల్సింది ఈ కథలు రాసే మనవాళ్ల గురించి కాదు. వీళ్ల అమ్మమ్మలు, నాయనమ్మలు, అమ్మలు, అవ్వలు కథలు చెప్పనిది ఎప్పుడని. ఇరవై ఎనిమిది మంది కుటుంబ సభ్యులున్న గూగీ కుటుంబంలో ఆయన తండ్రి నలుగురి భార్యల్లో పెద్దామె ఇంట్లో కథలు వినడానికి నలుగురి పిల్లలు చేరేవాళ్లు. కరువుల కథలు, కష్టాల కథలు, కన్నీళ్ల కథలు, పీడన కథలు, అత్యాచారాల కథలు, జీవితం చుట్టూ పరుచుకున్న హింస, అసమానత, అణచివేతల కథలు - వాటిల్లోంచే కలల కథలు, పోరాటాల కథలు, అత్యంత రహస్య అపూర్వ ప్రేమకథలు, మనుషుల్ని మనుషులుగా బంధించి ఉంచే అనుబంధాల కథలు - జీవితం అంటే ఏమిటో, ఎందుకది కల్పనకన్నా అద్భుతంగా ఉంటుందో పిల్లల మనసులపై రూపుకట్టే కథలు. ఆ కథలు వినడానికి మండిపోయే ఎండల మధ్యాహ్నాలు, చీకటయితే బయటికి వెళ్లలేని రాత్రిళ్లు ఉవ్విళ్లూరే పిల్లలు, కథలు

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Jaitra+Yatra](http://kinige.com/book/Jaitra+Yatra)**

* * *